మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


ఆదివారం SUNDAY 8.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+16/12 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 +16/12 + 32 Pages Sunday supplement
సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 104 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline







కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు



మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో శనివారం నిర్వహించిన రోడ్ షోలో హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

# బీజేపీది మేకప్.. కాంగ్రెస్‌ది ప్యాకప్

**కిషన్‌రెడ్డి, రేవంత్ మధ్య చీకటి బంధం**

- ఓటుకు నోటు దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ
- రేవంత్‌రెడ్డి కాదు.. ఆయన పేరు 'రేటెంత'రెడ్డి
- ఢిల్లీ పార్టీలు మన రాష్ట్రానికి అవసరమా?
- ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెలిపించుకుందాం
- దక్షిణ భారతదేశంలోనే తొలి హ్యాట్రిక్ సాధిద్దాం
- సరికొత్త చరిత్రకు వేదిక కానున్న కామారెడ్డి
- నియోజకవర్గంలో గ్రామానికో మ్యానిఫెస్టో
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

› 2

**సీఎం** కేసీఆర్ తీసుకునే నిర్ణయాలు సంచలనం. ప్రతి నిర్ణయం చరిత్రాత్మకం. సిద్దిపేట నుంచి గులాబీ జెండాకు ప్రాణం పోశారు. కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ ఉద్యమాన్ని ఢిల్లీకి ఎలుగెత్తి చాటారు. మహబూబ్‌నగర్ నుంచి దేశాన్ని ఒప్పించి తెలంగాణ కల సాకారం చేశారు. గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించి ఉజ్వల తెలంగాణగా మార్చారు. వందేండ్ల ప్రగతిని పదేండ్లలో చేసి చూపించారు. అట్లాంటి కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నారంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వారి గుండెలు ఝల్లుమంటున్నాయి.

**–మంత్రి కేటీఆర్**

రాజకీయ కురుక్షేత్రంలో కృష్ణార్జునల మాదిరిగా మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ దూసుకుపోతున్నారు. పదిహేను రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తూనే విపక్షాల బూటకపు హామీలను ఎండగడుతున్నారు.

> *గ్యారెంటీలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్ అసలు రంగు బయటపెట్టి ప్రజలను చైతన్యపరుస్తున్నారు. దశాబ్దాలపాటు అధికారంలో ఉండి తెలంగాణను తొక్కేసిన తీరును ఉదాహరణలతో వివరిస్తున్నారు. పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను సైతం నెరవేర్చకుండా ఒక్క చాన్స్ ఇవ్వాలంటున్న బీజేపీ దమన నీతిపై దునుమాడుతున్నారు.*

అభ్యర్థులను ఖరారు చేసేందుకే కాంగ్రెస్ పరిస్థితి 'హస్త'వ్యస్తంగా మారితే, బీజేపీకి అభ్యర్థులే దొరక్క ఆపసోపాలు పడుతున్నది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ కారు మాత్రం టాప్‌గేర్‌లో దౌడు తీస్తున్నది. క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపుతున్నది.

> *కేసీఆర్ పదేండ్ల పాలనతో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ మరింత అభివృద్ధి చెందేందుకు మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకతను హరీశ్, కేటీఆర్ ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పుడు తెలంగాణలో ఎక్కడ చూసినా వినపడుతున్నది ఇదే ఔర్ ఏక్ బార్.. కేసీఆర్ సర్కార్!*

# బీఆర్ఎస్ సెంచరీ.. కేసీఆర్ హ్యాట్రిక్

**బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రనౌట్**

- ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే నమ్మకం, విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీ అంటే నయవంచన, నాటకం
- మాటలు, మూటలు, మంటలు.. కాంగ్రెస్ కల్చర్
- కాంగ్రెస్ భస్మాసుర 'హస్తం'.. నమ్మితే ఆగమైతం
- రేవంత్‌రెడ్డి మారని పార్టీ అంటూ ఏదైనా ఉన్నదా?
- హస్తం పార్టీ పాలనపై చర్చ పెట్టే దమ్ము ఉన్నదా?
- నడ్డా.. ఈసారి బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు
- తెలంగాణ కేసీఆర్ అడ్డా: ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

› 4

సీఎం కేసీఆర్ పదేండ్లలో కష్టపడి తెలంగాణను పైకి తెచ్చిండు. కైలాసంలో నిచ్చెనలు ఎక్కినట్టు ఒక్కొక్క మెట్టు ఎక్కించిండు. కరెంట్ బాధలు, మంచినీళ్ల బాధలు లేకుండా, ఎరువులకు తిప్పలు లేకుండా సంక్షేమ, వైద్య రంగంలో ఒక్కొక్క మెట్టు ఎక్కించుకుంటా పోయిండు. మరి తప్పిపోయి కాంగ్రెసోళ్ల చేతులోకి పోతే కైలాసంలో పెద్దపాము మింగినట్టు సక్కగ జారి కింద పడుతం. ఇవాళ మంచిగ మీదికి పోతున్నాం. దీనిని ఇట్లనే ఇంకా పైకి తీసుకుపోవాలి.

**–మంత్రి హరీశ్‌రావు**



## బీసీ గురుకులాల్లో చేపల కూర

- పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి కరీంనగర్
- దసరా తర్వాత అమలు
- 33 గురుకులాల్లో 15 వేల మందికి ప్రయోజనం

› 8

## ఎంబీఏ, ఎంసీఏలో కొత్తగా 5,760 సీట్లు


- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- పలు కాలేజీల్లో కొత్త కోర్సులు

› 8

## నీట్–యూజీ సిలబస్ కుదింపు

- నూతన సిలబస్‌ను విడుదల చేసిన ఎన్ఎంసీ
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుంది: నిపుణులు


› 8



## ప్యాకేజ్డ్ మిల్లెట్ పిండిపై జీఎస్టీ తగ్గింపు


- 18% నుంచి 5 శాతానికి
- లూజ్‌గా అమ్మితే పన్ను లేదు

› 11




# పెట్టుబడి షెహర్

**..ఏ పరిశ్రమ అయినా హైదరాబాద్‌కే**




- కేన్స్ టెక్నాలజీస్ రాకతో మరోసారి స్పష్టం
- సిలికాన్ సిటీ బెంగళూరు పనైపోయింది
- ట్రాఫిక్‌తో అతలాకుతలం అవుతున్నది
- కర్ణాటక పారిశ్రామికవేత్తల్లో తీవ్ర అలజడి
- అక్కడి సర్కారుపై ప్రముఖ పారిశ్రామికవేత్తలు కిరణ్ మజుందార్, మోహన్‌దాస్ ఆగ్రహం

> *కేన్స్ టెక్నాలజీ పెట్టుబడి హైదరాబాద్‌కు తరలివెళ్లడం కర్ణాటక వైఫల్యమే. ఇందుకు ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యను నిందించక తప్పదు. పరిస్థితులు మెరుగుపడకపోతే కర్ణాటకకు పెట్టుబడులు వస్తాయని ఆశించకూడదు. మన మూర్ఖత్వానికి హైదరాబాద్ లాభపడుతున్నది.*
>
> **- కిరణ్ మజుందార్ షా, బయోకాన్ వ్యవస్థాపకురాలు**

> హైదరాబాద్‌కు కేన్స్ పెట్టుబడి తరలివెళ్లడం నిజంగా షాకింగ్. ఈ పెట్టుబడిని కర్ణాటక ఎలా కోల్పోయింది?
>
> ***- పద్మశ్రీ మోహన్‌దాస్, మణిపాల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ చైర్మన్, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో***

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానమనే అంశం మరోసారి నిరూపితమైంది. అభివృద్ధిలో బెంగుళూరుసహా ఇతర నగరాలను హైదరాబాద్ ఎప్పుడో దాటేసిందని పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ఇప్పటికే స్పష్టంచేశారు. తాజాగా కేన్స్ టెక్నాలజీ పెట్టుబడి హైదరాబాద్‌కు తరలిరావడమే ఇందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ కార్యాలయాలకు హైదరాబాద్‌ను వేదికగా చేసుకోగా, తాజాగా సెమీ కండక్టర్ల రంగంలో కేన్స్ టెక్నాలజీ రూ.2,800 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ స్థాపనకు ముందుకొచ్చింది. టెక్నాలజీ రంగంలో బెంగళూరుకు హైదరాబాదే పోటీ అనే వాదన గతంలో ఉండేది. కొన్నేళ్లుగా ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిశీల విధానాలు, మంత్రి కేటీఆర్ నిరంతర కృషితో ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఈవీ తదితర రంగాల్లో అనేక అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌కు రావడంతో బెంగళూరును హైదరాబాద్ ఎప్పుడో వెనక్కి నెట్టింది. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ శరవేగంగా పరిశ్రమను ఏర్పాటు చేస్తుండగా, అదే ప్రాంతంలో › 2వ పేజీలో



హైదరాబాద్‌లోని నాంపల్లిలో రూ.40 కోట్లతో నిర్మించిన అనీస్ ఉల్ గుర్బాను శనివారం మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యుత్తు దీపాల వెలుగులో మెరిసిపోతున్న భవనం

# సింగరేణి లాభాల్లో కార్మికుల వాటా 711 కోట్లు

**నాడు దక్కింది 16 శాతమే, ఇప్పుడు ఏకంగా 32 శాతం**

**తొమ్మిదేండ్లలోనే కార్మికుల లాభాల వాటా 700% పెరుగుదల**

- సమైక్య రాష్ట్రంలో కార్మికులకు దక్కింది స్వల్పమే
- తెలంగాణ ఏర్పాటు తర్వాత భారీగా పెరిగిన వాటా
- 2013-14లో కార్మికులకు చెల్లించింది రూ.83 కోట్లే
- కేసీఆర్ మార్గదర్శనంలో ఆర్థికంగా సింగరేణి బలోపేతం

> *సమైక్య రాష్ట్రంలో 2008-09 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా 16 శాతమే. నాటి నుంచి అరకొర వాటాతో సరిపెట్టుకున్న కార్మికులకు 2013-14లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేటప్పుడు కూడా సంస్థ లాభాల్లో కార్మికులకు 20 శాతం వాటాను మాత్రమే ప్రకటించారు. కానీ.. స్వరాష్ట్రంలో సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చే వాటా ఎన్నడూ 21 శాతం కంటే తగ్గలేదు. సంస్థకు తక్కువ లాభాలు వచ్చినా కేసీఆర్ మాత్రం కార్మికుల వాటా శాతాన్ని పెంచుతూనే వచ్చారు. 2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించారు.*

› 4





## సఫారీల శతక గర్జన

- డికాక్, డస్సెన్, మార్క్‌రమ్ సెంచరీలు
- 49 బంతుల్లోనే మార్క్‌రమ్ సెంచరీ
- ఒకే మ్యాచ్‌లో మూడు సెంచరీలు తొలిసారి
- వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా 428/5
- శ్రీలంకతో మ్యాచ్‌లో రికార్డుల మోత

› 12



## భారత్ పతక 'వంద'నం

- ఆసియాగేమ్స్‌లో కొత్త చరిత్ర..107 పతకాలతో 4వ స్థానంలో..
- కబడ్డీలో పసిడి వెలుగులు.. సాత్విక్, చిరాగ్ జోడీ స్వర్ణ సంబురం
- జ్యోతి సురేఖ పసిడి పతక గురి.. మహిళల హాకీలో కాంస్యం

› 12

## ఎరుకల సాధికారతకు 60 కోట్లు

- వైఈఎస్ పథకానికి నిధుల కేటాయింపు
- 1.44 లక్షల మందికి ప్రయోజనం
- 50% సబ్సిడీతో యూనిట్‌కు 30 లక్షలు
- శాస్త్రీయంగా పందుల పెంపకంలో శిక్షణ
- విధి విధానాలు ప్రకటించిన ప్రభుత్వం

› 5



## ఇజ్రాయెల్ X పాలస్తీనా

- ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్ గ్రూప్ 5 వేల రాకెట్లతో దాడి
- 100 మంది దుర్మరణం.. 500 మందికిపైగా గాయాలు
- ప్రతి దాడికి దిగిన ఇజ్రాయెల్
- 198 మంది పాలస్తీనియన్లు హతం, 1610 మందికి గాయాలు
- శత్రుత్వానికి ముగింపు పలకాలని ప్రపంచ దేశాధినేతల పిలుపు

› 14